సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండల కేంద్రంలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

ముస్తాబాద్: ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు

వేములవాడ: పట్టణంలోని భగవంతరావునగర్‌లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ గోలి మహేశ్

# బీజేపీ, కాంగ్రెస్‌వి కుమ్మక్కు రాజకీయాలు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు. అడ్డగోలు హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు.. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. పదేళ్లు బీజేపీ కేంద్రంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి ఏం చేశాడని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేసి.. పెద్ద మనసుతో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లెలో ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు

- ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
- పదేండ్లలో బీజేపీ చేసేందేమీలేదు
- కారు గుర్తుకు ఓటేయండి.. వినోద్‌కుమార్‌ను గెలిపించండి
- ఊరూరా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

వేములవాడ, మే 8: వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11, 18, 19,27వ వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వినోద్ కుమార్‌ను గెలిపించుకొని మన సమస్యలను పార్లమెంట్‌లో వినిపించుకుందామని ప్రజలను కోరారు. ఇక్కడ కౌన్సిలర్ గోలి మహేశ్, నాయకులు గన్నమనేని రామారావు, కుమ్మరి శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, దుర్గేటి ప్రేమ్‌చారి, మహేందర్ యాదవ్, శేఖర్, వేణు, దేవేందర్, నవీన్ ఉన్నారు.

ముస్తాబాద్, మే 8: పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సీనియర్ నేత కల్వకుంట్ల గోపాల్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు, నాయకులు ఏనుగు విజయ రామారావు, కొమ్ము బాలయ్య, చీటి వెంకటనర్సింగరావు, సర్వర్‌పాషా, నర్సింహారెడ్డి, అంజయ్య, మల్లేశ్‌యాదవ్, రమేశ్‌రెడ్డి, గాడిచెర్ల దేవయ్య, దమ్మ రవీందర్‌రెడ్డి, అన్వర్, మల్లేశ్‌యాదవ్, దబ్బెడ రేణుక, సుమతి, సావిత్రి ఉన్నారు.

రుద్రంగి, మే 8: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు, అభివృద్ధి ప్రదాతగా నిలిచిన కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎంపీపీ గంగం స్వరూపారాణి పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, దుబ్బ రవి, మనిదీప్ ఉన్నారు.

ఇల్లంతకుంట, మే 8: మండల కేంద్రంతోపాటు వంతడుపుల, తిప్పాపూర్, కందికట్కూర్‌లో ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్ కోరారు. ఇక్కడ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ వేణురావు, నాయకులు సాదుల్, భాస్కర్, రమేశ్, రాజారాం, భూమయ్య, బాబు, రఘు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, మే 8: పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ఎన్నికల ప్రచా రం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నేత తుల ఉమ ఎంపీపీ పిల్లి రేణుక, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీటీసీలు పందిళ్ల నాగరాణి, ఎన్గందుల అనసూయ, అఫ్సరున్నీసా, మంజుల ఉన్నారు.

గంభీరావుపేట, మే 8: గోరంటాలలో వినోద్ కుమార్‌కు మద్దతుగా జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, అంజిరెడ్డి, బాల్‌రెడ్డి, బిల్లా రాజు, దుబాసి రాజు, సురేందర్ ఉన్నారు.

వేములవాడ రూరల్, మే 8: పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటేసి వినోద్‌కుమార్‌కు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, నాయకులు బూర బాబు, శ్రీనివాస్, పరశురాములు, తిరుపతి ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, మే 8: జిల్లా కేంద్రంలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, ఆకునూరి శంకరయ్య, కౌన్సిలర్లు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, మే 8: మున్సిపల్ విలీన గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పాతూరి రాజిరెడ్డి, ఒగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పోచవేని సత్య, పోచవేని ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ జీల కిషన్ యాదవ్, నాయకులు ఎరవెల్లి వెంకటరమణారావు, బాలరాజుగౌడ్, బూర తిరుపతి, పులి శ్రీనివాస్, మేడుదుల దేవయ్య, వీరగోని శ్రీనివాస్ గౌడ్, షేక్‌అలీ, తిరుపతినాయక్, యాకుబ్, కంది భాస్కర్‌రెడ్డి, నర్మెట ప్రభుదాస్, గుగ్గిళ్ల అజయ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించండి: చిక్కాల

బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లె, ఓబులాపూర్ గ్రామాల్లో పార్టీ నేతలతో కలిసి సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పట్టణాధ్యక్షుడు బండి జగన్ పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీ అంజయ్య, నాయకులు చెన్నమనేని వెంకట్రావు, కోడి అంతయ్య, అంకారపు రవీందర్, అంకారపు అనిత, పడిగెల రాజు, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాట్ల మధు, వేణుగోపాల్‌రావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, మీరాల భాస్కర్‌యాదవ్, రాంరెడ్డి, బియ్యాల కొండల్‌రావు, జవహర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాగ యాదగిరి, ప్రేమ్, అనిల్‌గౌడ్, రామాగౌడ్ ఉన్నారు.

రుద్రంగి: వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ, నాయకులు

గంభీరావుపేట: గోరంటాలలో బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ విజయ

ఇల్లంతకుంట: వంతడుపులలో కరపత్రాలు పంచి ఓటు అభ్యర్థిస్తున్న వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్, నాయకులు

ముస్తాబాద్: గన్నెవానిపల్లెలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న అక్కరాజు శ్రీనివాస్, నాయకులు

ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, RAVULAPELLY NIRUPA R/o H.No. 6-5-165, BRAHMANA WADA, JAGITYAL, TS. I have Changed My Name As RAVULAPELLY VASUDHA W/o. RAVULAPELLY SHESHACHALAM
NT-327815

★I, BABLEKAR NIRUPA, R/o. 6-5-165, BRAHMANA WADA, JAGITYAL, TS. I have Changed My Name As RAVULAPELLY VASUDHA W/o. RAVULAPELLY SHESHACHALAM.
NT-327815

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పార్టీ శ్రేణులు, నాయకులు

## బీరప్ప ఉత్సవాల్లో బోయినపల్లి

ఇల్లంతకుంట, మే 8: గొల్లపల్లి గ్రామంలో గొల్లకురుమల ఆరాధ్య దైవమైన బీర్ప జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఈ వేడుకకు కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీగా భారీ మెజార్టీతో గెలువాలని ఆయనను ఒగ్గు కళాకారులు దీవించారు. ఇక్కడ మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వైస్ఎంపీపీ సుదగోని శ్రీనాథ్‌గౌడ్, ఎంపీటీసి ఒగ్గు నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు వేణు రావు, ఎండ్ర చందన్, రవి, లక్కీ యాదవ్, తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

సిరిసిల్ల టౌన్, మే 8: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 10న సిరిసిల్లలో బస్సుయాత్రలో పాల్గొననున్నారు. ఈ క్రమంలో బుధవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. కొత్త చెరువు, పాత బస్టాండ్ ప్రాంతాల్లో బస్సు యాత్ర ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగ రావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్‌రావు, నాయకులు బొల్లి రామ్మోహన్, కుంబాల మల్లారెడ్డి, సామల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

## రోడ్డెక్కిన రైతన్న

చందుర్తి, మే 8: ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ రైతులు రోడ్డెక్కారు. బుధవారం తిమ్మాపూర్, రామన్నపేట రైతులంతా కలిసి చందుర్తి సింగిల్ విండో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చి దాదాపు నెల రోజులు కావస్తున్నా కొనడం లేదని, అకాల వర్షంతో తడిసిపోయిందని ఆగ్రహించారు. ఇప్పటికైనా కొనుగోళ్లు వేగవంతం చేయాలని, లేదంటే 'చలో కలెక్టరేట్' చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్ ఆఫీస్‌కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు చిలుక పెంటయ్య మాట్లాడుతూ, చందుర్తి కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యం తెచ్చినా కొంటలేరని, ఇంకా మండలంలోని అనేక గ్రామాల్లో కొనుగోళ్లు నత్తనకడన సాగుతున్నాయని మండిపడ్డారు. చందుర్తి సింగిల్ విండో ఆధ్వర్యంలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సక్రమంగా తూకం వేయడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో రైతులు దేవారెడ్డి సత్తిరెడ్డి, తిప్పని శంకర్, తిప్పని గంగయ్య, గుమ్మ శంకర్, దుమ్ము నర్సయ్య, తదితరులు ఉన్నారు.


సింగిల్ విండో ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

## పీఏసీఎస్‌ను సందర్శించిన నాబార్డు బృందం

గంభీరావుపేట, మే 8: గంభీరావుపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బుధవారం నాబార్డు రిటైర్డ్ సీజీఎం డీ రవీంద్ర సందర్శించారు. సంఘ పరిధిలో కరీంనగర్ డీసీసీబీ నాబార్డు సహకార అభివృద్ధి నిధి ద్వారా చేపడుతున్న ఆయా ప్రాజెక్టులను నా బార్డు బృందం సభ్యులు పరిశీలించారు. సంఘ నూతన భవనం, మూడు గోదాములు, గ్రెయిన్ స్టోరేజ్, పెట్రోల్, డీజీల్ బంకులను సందర్శించారు. గంభీరావుపేట సహకార సంఘం ద్వారా సీడీఎఫ్ నిధులను సద్వినియోగం చేసుకొని వివిధ కార్యకలాపాలను ఏర్పాటు చేసుకోవడంపై అభినందించారు. అనంతరం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ పీఏసీఎస్ రిసోర్స్‌పర్సన్లు జీ సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, సీఈవో సందుపట్ల రాజిరెడ్డి, మేనేజర్ పురం సత్యంరావు ఉన్నారు.

# కాంగ్రెస్‌కు మూడో స్థానమే..

- బీజేపీతో లోపాయికారిగా 'కవ్వంపల్లి'
- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మాట్లాడుతున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, మే 8: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో స్థానంలోనే ఉంటుందని.. ఆ పార్టీ నామమాత్రంగా కరీంనగర్ అభ్యర్థిని ప్రకటించడంతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బీజేపీ అభ్యర్థితో లోపాయికారిగా వ్యవహరిస్తున్నాడని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రసమయి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల కంటే తక్కువ ఓట్లు వస్తే.. మానకొండూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా? అని కవ్వంపల్లి సత్యనారాయణకు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులను కాంగ్రెస్‌లో చేర్పించుకోవడంతో తమ పార్టీకి నష్టమేమీలేదన్నారు. నిఖార్సైన ఉద్యమకారులు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. ప్రజలు ఛీకొట్టిన ఎటూ కాని వారే కాంగ్రెస్‌లో చేరుతున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మరోసారి అబద్ధపు వాగ్దానాలు ఇస్తూ ప్రజలను ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ నేతలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, వేణు రావు, ఉడుతల వెంకన్న, ఎండ్ర చందన్, బొల్లం వెంకటేశం, శ్రీనివాస్, రఘు, బాలకిషన్, మీసరగండ్ల అనిల్, రవీందర్, అంజయ్య, లక్కీయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో అబ్జర్వర్లు కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, మే 8: లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. బుధవారం సమీకృత కార్యాలయాల సముదాయంలో మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించాలన్నారు. ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, సదరు నివేదికను సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ సరళి, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సూచించారు. బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూనే పోలింగ్ టీమ్‌లతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా.. లేదా.. ఎక్కడైనా సమస్యలు ఉన్నాయో.. అనే విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, మాక్ పోలింగ్ పరిశీలించాలని వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్వో పూజారి గౌతమి, వేములవాడ ఆర్డీవో, ఏఆర్వో రాజేశ్వర్, సీపీవో శ్రీనివాసచారి, కలెక్టరేట్ పర్యవేక్షకుడు శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన 'ఉచిత' ప్రయాణం

- బస్సులో రద్దీ ఎక్కువై కిందపడ్డ వృద్ధురాలు
- దవాఖానలో చికిత్స పొందుతూ మృతి
- సిరిసిల్ల జిల్లా హరిదాస్‌నగర్‌లో విషాదం

ఎక్కల్‌దేవీ దేవవ్వ

ఎల్లారెడ్డిపేట, మే 8: రేవంత్ సర్కారు తెచ్చిన ఉచిత బస్సు ప్రయాణం ఓ వృద్ధురాలి ప్రాణం తీసింది. బస్సు ఎక్కే క్రమంలో జరిగిన తోపులాటలో కిందపడి తీవ్ర గాయాలపాలైన ఆమె దవాఖానలో చికిత్సపొందుతూ మరణించింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్‌కు చెందిన ఎక్కల్‌దేవీ దేవవ్వ (65) వారం కిందట సొంత పని మీద సిరిసిల్లకు వెళ్లింది. తిరిగి స్వగ్రామానికి వచ్చే క్రమంలో సిరిసిల్ల బస్టాండ్‌లో బస్సు ఎక్కుతుండగా జరిగిన తోపులాటలో కిందపడిపోయింది. తీవ్రంగా గాయపడ్డ దేవవ్వను సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో బుధవారం పరిస్థితి విషమించి మరణించింది. సర్కారు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిందని, కానీ సరిపడా బస్సులు నడపకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఆరోపించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## చిరుత దాడిలో లేగదూడ మృతి

కోనరావుపేట. మే 8: చిరుత దాడిలో లేగ దూడ మృతి చెందిన ఘటన ధర్మారంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన మల్లవేని శ్రీనివాస్ రోజువారీగా తన వ్యవసాయ క్షేత్రంలో లేగదూడలను మేత కోసం కట్టేశాడు. ఈ క్రమంలో రాత్రి సమయన చిరుత దాడి చేయడంతో లేగదూడ అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం వెంటనే స్పందించి.. నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

## మోదీకి ఓట్ల మీద ఉన్న భక్తి.. రాజన్నపై లేదు: పొన్నం

వేములవాడ, మే 8: ప్రధాని నరేంద్ర మోదీ వేములవాడకు వస్తే దక్షిణకాశీ రాజన్న మీద భక్తి ఉందనుకున్న.. కానీ ఆయనకు ఓట్ల మీద ఉన్న భక్తి రాజన్న మీద లేదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. వేములవాడలో జరిగిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సిట్టింగ్ ఎంపీ సంజయ్ గెలుస్తాడని నమ్మకం మీకు ఉంటే ప్రజలు ఆశీర్వదిస్తారనుకుంటే మోదీ వేములవాడకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. భక్తి ఉంటే కోటి రూపాయలైనా ఇచ్చావా? కనీసం రాజన్నకు కోడెనైన ఇచ్చావా? అని ప్రశ్నించారు. ఉత్తరకాశి ప్రతినిధిగా ఉండి ₹5వేల కోట్లతో కాశీని అభివృద్ధి చేస్తే మా దక్షిణకాశీకి ₹500 కోట్లు అయినా ఎందుకు ఇవ్వలేదన్నారు. కరీంనగర్ ఎంపీ అసమర్థుడు అయినందువల్లే ఇక్కడికి నిధులు రాలేదన్నారు. వేములవాడ రాజన్న ఆలయానికి ఒక రూపాయి కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. బండి సంజయ్ ఆస్తులపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్